


తూరుపు దిక్కంతా రక్తవర్ణందాల్చి, అస్తమించిన సూర్యునికోసం రోదిస్తున్న ప్రకృతి కాంతి ఎర్రనికళ్ళలా ప్రకాశిస్తోంది. గుబురుగా పెరిగిన చెట్లక్రిందకి చీకటి తక్కుతూ తారుతూ దాగుడుమూతలాడుతూ చేరుకుంటోంది. మాటుగట్టిన కోయదొరలంతా బరిసెల్నీ, బడితెల్నీ భుజాన కట్టుకుని నెమ్మదినెమ్మదిగా గుడెంకేసి బయలుదేరుతున్నారు. రంగనాయునింగారు బరువైన తుపాకీని భుజాన వేసుకుని మాటుమీద కెక్కి కూర్చోవాలని ఉబలాట పడుతున్నారు. ఆయన భార్య విశాలాదేవి మాత్రం కళ్ళకానుతున్న ప్రకృతి సౌందర్యాన్ని ఏ మాత్రం బీరుపోకుండా తనివితీరా ఆస్వాదిస్తున్నారు. రెల్లుగడ్డిమీదుగా ఝుమ్మంటూ వీస్తున్న పిల్లగాలి తెమ్మెరలకి తుమ్మెద రెక్కల్లా ఎగిరుతున్న ఆమె నీలకుంతలాలూ, తేపతేపకూ తొంగిపోతూ ఆకాశంలోని నిండుజాబిల్లిని, క్రిందనున్న కోనేరులో ఆ జాబిల్లినీడని ఒక్కసారే చూపిస్తూ, మాపేస్తూ ఉన్నమబ్బుతెరలా ఆమె [illegible] చూస్తూ, వీపుమీది తుపాకీ బరువునికూడా మర్చిపోయి, మైమరచి ఉన్నాను. పల్లెమధ్య మ్రానికి కట్టేసిన తెల్లని మేక ముసురుతున్న చీకట్లో బలికి సిద్ధంగా ఉన్న పల్లె మేక అవతారాన్ని దాలుస్తూ, క్రూరవేటు దూరాన గూడా లేని తన ఆత్మీయులకు దీనంగా అరుపులతో వీడ్కోలు చెబుతోంది.

ఒక నిండు ప్రాణాన్ని బలిచేసి, ఇంకొక నిండు ప్రాణాన్ని బలిగొనే క్రూరమైన పులివేట అది. ఎన్ని పెద్దపులుల రక్తపుటేరులలోనో చేతులు కడుక్కున్న నాకు హృదయం శిలారూపందాల్చి ఉండవలసిందే. కాని ఇటువంటి సమయాలుమాత్రం నాలో మానవత్వాన్ని ఎప్పటికప్పుడు వెలిగ్రక్కుతూనే ఉంటాయి. మేకయొక్క దీనారావాలు నా ప్రాణాలు తోడి వేస్తూనే ఉంటాయి. చివరకు వేటయొక్క కైపులో ఈ దృశ్యం మరచి పోతాగాని అంతదాకా మండేగుండెతో వేటలోకి ప్రవేశించిన నన్ను నేనే తిట్టుకుంటూనే ఉంటాను. కాని ఈ నాడు ఒక యువతికి చేరువగా వేటకి ఉపక్రమిస్తున్న నాకు, మేక అరుపులోని దీనభావం కన్నా తన ప్రియురాలికోసం తపించిపోయే వియోగ విరహభావాలే కనిపిస్తున్నాయి. స్త్రీ అందంలో, సాన్నిధ్యంలో అంత మహత్తరార్థం ఇమిడిఉందని అంతవరకు నాకు తెలియనేలేదు.


రంగనాయునింగారితో పరిచయమై ఒకరోజు కూడా ఇంకా పూర్తిగా గడవనేలేదు. ఆనాడు తెల్లవారుఝామున తనకు సహాయంచేసే నెపంతో జగ్గంపేటలో తన కారెక్కించుకున్నారాయన. ఆయన కారులో ఎక్కిన మరుక్షణంనుంచి విశాలాదేవి అందచందాలు, యవ్వనం నన్నాకర్షించాయి. బహుశా దానికి కారణం ఆమె అందచందాలు, యవ్వనం మాత్రమే కాదేమో. దాదాపు ఏభై అయిదేళ్ళ వయసుకి పైబడి నెరసిన కోరమీసాలు, బలంగా లావుగా క్రొవ్వెక్కిన శరీరంతో, విలసిల్లుతున్న దొరగారికి, వయసులో, పరువంలో ఉన్న రెండవభార్య అవడం అయివుండవచ్చు. ఏమైనా ఈ వేట నెపంతో ఆమె పొందుని ఆశించాలని, ఆమెను జయించాలనీ ఒక విధమైన వెర్రికోరిక నాలో నా ప్రమేయం లేకుండానే ప్రవేశించింది. దట్టంగా పెరిగిన అడవిలో జనన మరణాలు నిత్య


ప్రాణిమీద తూటాలు వదలడానికి ధైర్యం చూపించలేకపోయినట్టున్నాను; ఒకసారి జలజలా వణికిపోయినా. మొదటిసారి గురి తప్పింది. తుపాకి గుండు డప్పులతోబాటు నిశ్శబ్దాన్ని చీల్చు కుంటూ దొరగారి పక్కన ఉన్న రాతికి దుమ్ము దులుపుతూ ఢీ కొట్టుకుంది. ఆ రాతికి రెండు గజాల పక్కనే ఉన్న దట్టమైన రెల్లు దుబ్బు ల్లోంచి గాండ్రుమని అరుస్తూ పెద్దపులి ఇవతలికి దూకి మనసుకన్నా వేగంగా దొరగార్ని దూసు

## ఒంటరి పద్మవ్యూహం

కుంటూ కనుపులోంచి ఆవతలికి పారిపోయింది. ఈ హఠాత్ పరిణామానికి ఉలిక్కిపడి తేరుకొని దొరగారు కంగారుగా పేల్చిన తుపాకిగుళ్ళు గాలిలో మాయమైపోయినై. గురితప్పిన నేను అటు దొర గార్ని చంపలేక, ఇటు పెద్దపులిని మళ్లీ ప్రజా నీకం మీదికి వదిలి మలినమైన హృదయంతో

కృంగిపోయాను. కాని నేను తలంచింది ఒకటైతే తక్కినవారు తలచింది ... పెద్దపులి దొరగార్ని చూసి ఆయనమీదకు దూకడానికి సిద్ధపడుతూంటే నేను కనిపెట్టి కంగారుగా పెద్ద పులిమీద కాల్చానని, అది ఆ కంగారులో గురితప్పి రాతికి తగిలిందని, నేను దొరగారి జీవితాన్ని రక్షించానని, అంతా అపోహపడ్డారు. 'ఇదీ మంచిదే; ఈసారి దొరగార్ని చంపినా ఎవరూ అనుమాన పడరు' అని ఇంద్రియాలు సంతోషంతో చిందులు



దక్షిణ ఇండియా ఆఫీసు 5/149 బ్రాడ్వే, మద్రాసు-1.

